**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.28-03-2013న మధ్యాహ్నము గం.03.30ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1249- విజయవాడ నగర ప్రజలకు రక్షిత మంచినీరు సరఫరా చేయుటలో, గడిచిన సంవత్సరంలో ముఖ్యంగా వేసవి కాలములో సరఫరా చేసిన కాలంలో మంచినీరు వాసన వచ్చుచున్నదని, ప్రజల నుండి మరియు దిన పత్రికలలో అనేక అభ్యంతరాలు వచ్చినవి. ఇందుపై సదరు సమస్యను నివారించుటకు చర్యలు తీసుకొనుటకు కారణములు, ఐ.పి.యం. హైదరాబాదు అధికారుల సహకారంతో పరిశీలించడమైనది. వేసవి కాలంలో కృష్ణా నదిలో నీటి నిల్వలు తక్కువగా వుండుట వలన, నీరు క్రిందికి పారుదల లేక నిల్వ వుండుట వలన నీరు రంగు మారి నాచు పేరుకుపోవుట జరుగుతుందని, అందువలన నీరు అభ్యంతరకరమైన వాసన వచ్చినవని నీటి శాంపిల్స్ పరీక్షలో తేలినది. ఇందుపై రాబోవు ఈ సంవత్సరానికి దీనిని నివారించుటకు 8 యం.జి.డి. ఫిల్టరేషన్ ప్లాంటులో తారు సంబంధిత బొగ్గు (**"బిటు మినస్ కోల్"**) ఉపయోగించి నీటిని శుద్ధి చేసిన రక్షిత మంచినీరు సరఫరా చేయుటకు నిర్ణయించి అంచనాలు రూ.22,80,100/-లుగా తయారు చేయుట జరిగినది.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థలో జనరల్ నిధులు సరిపడినంతగా లేనందున, సదరు ఖర్చును సి.యం. రిలీఫ్ ఫండ్స్ నుండి గాని లేక సైక్లోన్ రిలీఫ్ ఫండ్స్ నుండి (నీలం తుఫాను) గాని ఖర్చు చేయుటకు తగు సూచన చేయుచూ మొత్తం రూ.22,80,100/-లకు పరిపాలన మంజూరు చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ6-151409/2012).

2/1250- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో నీటి సరఫరా, హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి., 11 యం.జి.డి., 8 యం.జి.డి., 5 యం.జి.డి., ప్లాంట్స్ నిర్వాహణ, సర్కిల్-1 పరిధిలో 21 రిజర్వాయర్లు, 23 పంపింగ్ బూస్టర్లు, పైపు లైను లీకేజిల వర్కుల నిర్వాహణ సివిల్ వర్క్సు, రోడ్ల మరమత్తుల నిర్వాహణ మరియు ఇతర సేవలకు వినియోగించుటకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియజేయబడిన అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్టు) సిబ్బంది అవసరమైయున్నది.

| | | |
|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | - | 71 మంది |
| నీటి సరఫరా విభాగము -1 | - | 45 మంది |
| నీటి సరఫరా విభాగము - 2 | - | 35 మంది |
| సివిల్ విభాగము | - | 12 మంది |
| మొత్తము | - | 163 మంది |

ప్రస్తుతము పనిచేయుచున్న సిబ్బంది కాల పరిమితి ది.31.01.2013 నాటితో ముగియనున్నందున, సదరు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్ట్) సిబ్బంది మొత్తము 163 మందిని ది.01.02.2013 నుండి 31.03.2013 వరకు అనగా 2 మాసములు ప్రస్తుతం పనిచేయు అవుట్ సోర్సింగ్ (కాంట్రాక్టు) సిబ్బంది సేవలను పొడిగించుటకు మరియు వారి జీతభత్యములకు అగు వ్యయము రూ.26,13,000/-లను మంజూరు చేయుటకు సదరు మొత్తములను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. ఇ6-160468/2012).

3/1251-విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో నందు కార్పోరేషన్ వారి వాహనముల యొక్క రిపేర్లు నిమిత్తము వివిధ కేటగిరిలలో మెకానిక్‌లు, వెల్డర్లు, ఎలక్ట్రిషియన్, పెయింటరు మరియు హెల్పర్లు యొక్క వినియోగము కాంట్రాక్టర్లు ద్వారా పై కేటగిరిలలో కార్పోరేషను సిబ్బంది పోగా యింకనూ అవసరమైన వారిని వినియోగించుచున్నాము. వీరికి సంబంధించి

మొత్తము 19 మంది యొక్క అవసరము అగుచున్నది. వీరికి అగు ఖర్చు కమీషనరు గారి ఉత్తర్వుల ప్రకారముగా వీరికి 01.04.2013 నుండి 365 రోజులకు వేతనాలు చెల్లించుటకు సుమారు రూ.23.02 లక్షలు ఖర్చు అగును. కావున సదరు వారికి 12 నెలల కాలమునకు జీతములు చెల్లించుట కొరకు అగు ఖర్చు రూ.23.02.000/- నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి చర్చనీయాంశము కొరకు వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.నెం.వి1-104476/2013)

4/1252- అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యు.సి.డి) విభాగము నందు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకముల లబ్దిదారుల వివరములు ఆన్‌లైన్ ద్వారా అప్‌డేట్ చేయుటకు 2011 సంవత్సరము వరకు 4 గురు డేటా ఎంటీ ఆపరేటర్లు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేసియున్నారు. వారి యొక్క డేటా ఎంట్రీ వర్కు స్కీముల వారిగా ఈ దిగువ తెలియ చేయడమైనది.

| వరుస నెం. | డేటాఎంట్రీ ఆపరేటర్ పేరు | స్కీము | డేటా ఎంట్రీ వర్కు |
|---|---|---|---|
| 1 | యం.ప్రసన్నజ్యోతి | సోషల్ సెక్యూరిటీ పెన్షన్స్ | పెన్షన్ అప్లికేషన్లు ఆన్‌లైన్ ఎంట్రీ, అప్‌డేటింగ్ మరియు నెలనెల అక్విటెన్సులు ప్రింటింగ్ |
| 2 | | దీపం పథకము | దీపం అప్లికేషన్లు ఎంట్రీ మరియు డివిజన్ వారిగా ఏజెన్సీ వారిగా సార్టింగ్. ఏజెన్సీ వారిగా లబ్దిదారుల జాబితా ప్రింటింగ్ |
| 3 | టి.పాండురంగ విఠల్ | పావలావడ్డీ | పావలా వడ్డీకి అర్హతకలిగిన గ్రూపుల వివరములు ఆన్‌లైన్ అప్‌డేటింగ్ మరియు పంపిణీ వివరములు ఆన్‌లైన్ అప్‌డేటింగ్ |
| 4 | ఎ.సాయి కుమార్ | బ్యాంకు లింకేజి | లింకేజి లోన్లుకు అర్హత కలిగిన గ్రూపుల వివరములు ఎంట్రీ మరియు బ్యాంకులకు పంపించుట. బ్యాంకు వారు శ్యాంక్షన్ చేసిన లింకేజి గ్రూపుల వివరములు ఆన్‌లైన్ అప్‌డేటింగ్ |
| 5 | | యు.యస్.ఇ.పి. మరియు యు.డబ్ల్యూ.యస్.ఇ.పి. | బ్యాంకులచే మంజూరు కాబడిన వ్యక్తిగత మరియు గ్రూపు లోన్ల వివరములు ఆన్‌లైన్ ద్వారా అప్‌డేట్ చేయుట. |
| 6 | | యస్.సి., యస్.టి., మైనారిటీ లోన్లు | యస్.సి., యస్.టి., మైనారిటీ లోన్లు కొరకు పెట్టుకొన్న అప్లికేషన్స్ ఆన్‌లైన్ చేయుట. |
| 7 | పి.సతీష్ | అభయహస్తం మరియు జనశ్రీ భీమాయోజన పథకం | అభయహస్తం మరియు జనశ్రీ భీమా యోజన స్కాలర్‌షిప్స్ మరియు పెన్షన్లు ఆన్‌లైన్ ద్వారా అప్‌డేట్ చేయుట. క్లయిమ్స్ వివరములు ఎంట్రీ. |
| 8 | | యస్.హెచ్.జి. యస్.ఎల్.ఎఫ్. మరియు పి.డబ్ల్యూ గ్రూపుల ఏర్పాటు | గ్రూపు మెంబర్ల వివరములు ఆన్‌లైన్ అప్‌డేట్ చేయుట ద్వారా కోడ్ నెంబర్సు ఎలాట్ చేయుట. |

పై తెల్పిన నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లలో శ్రీమతి యం.ప్రసన్నజ్యోతి మినహా మిగిలిన ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్లు నవంబరు 2011 నుండి వారి జాబ్ వదిలి వెళ్ళిపోయినారు. తదుపరి ఇంజినీరింగ్ సెక్షన్‌లో డేటా ఎంట్రీ ఆపరేటరుగా పనిచేయుచున్న శ్రీమతి బి.సుజితను యు.సి.డి విభాగమునకు బదిలీచేయడమైనది. అప్పటి నుండి శ్రీమతి యం.ప్రసన్నజ్యోతి మరియు బి.సుజిత ఇరువురు మొత్తము డేటా ఎంట్రీ వర్కు చేయుచున్నారు.

BSUP-JNNURM స్కీము ద్వారా పట్టణ పేదలకు G+3 హౌసింగ్ ఎలాట్‌మెంట్ నిమిత్తము డిసెంబరు 2011 నుండి యు.సి.డి.విభాగము నందు హౌసింగ్ సెల్ లో ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ కుమారి డి.క్రాంతి మరియు రెగ్యులర్ స్టాఫ్‌తో ప్రారంభించడమైనది. యు.సి.డి.విభాగము నందు పై ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు సేవలు మొత్తము అన్ని స్కీములు డేటాఎంట్రీ ఆన్‌లైన్ అప్‌డేట్ చేయటం సరిపోనందున, కుమారి డి.క్రాంతికి కూడా బ్యాంక్ లింకేజి, యు.యస్.యు.పి. మరియు యు.డబ్ల్యు.యస్.యు.పి. స్కీముల డేటా ఎంట్రీ/ఆన్‌లైన్ అప్‌డేషన్ వర్కు అప్పగించడమైనది.

సర్క్యులర్ మెమో నెం.11318/04, dt.30-4-2012 ద్వారా అవుట్ సోర్సింగ్ సేవలు రేషనలైజేషన్ చేయటం వలన కుమారి డి.క్రాంతి, డేటా ఎంట్రీ ఆపరేటరు, హౌసింగ్ సెల్ సేవలు ఏప్రిల్ 2012 నుండి నిలుపుదల చేయడమైనది. కాని కుమారి డి.క్రాంతి సేవలు యు.సి.డి. విభాగము నందు అవసరమైనందున ఏప్రిల్ 2012 నుండి ఉపయోగించుకొనుట జరిగియున్నది.

కావున, కుమారి డి.క్రాంతి నెలసరి వేతనము ఏప్రిల్ 2012 నుండి ఆగస్టు 2012 వరకు నెలకు రూ.5,500/- చొప్పున చెల్లించుటకు మరియు కుమారి డి.క్రాంతి సేవలు ఇంకనూ యు.సి.డి. విభాగమునందు అవసరమైయున్నందున సెప్టెంబరు 2012 నుండి విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మిగిలిన డేటా ఎంట్రీ ఆపరేటర్లతోపాటుగా వేతనము చెల్లించుటకు మరియు సదరు మొత్తము ఖర్చును మెప్మాకు ముందు యస్.జె.యస్.ఆర్.వై. క్రింద వచ్చిన నిధులలో మిగిలిన నిధులపై వచ్చు వడ్డీ నుండి కేటాయించుటకు స్థాయీ సంఘము ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.యు3-48668/07)

5/1253- స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.721, తేది: 9-2-2012 ననుసరించి పట్టణ సమాజాభివృద్ధి విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిపై రోజుకు రూ.312-50పై.ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి కాల పరిమితి ది.15-6-2012వ తేదీతో ముగిసియున్నందున వారి సర్వీసును మరియొక 11 నెలల కాలముపాటు పొడిగించుటకు చేసిన ఆఫీసు సూచనను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.943, తేది: 12-6-2012 ద్వారా తిరస్కరించడమైనదని తీర్మానించియున్నారు.

అందుపై శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ వారు 1995 నుండి O.D.A.లో U.C.D. విభాగము నందు మరియు ఓ.డి.ఎ. సంబంధిత సిబ్బంది విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనము తదుపరి కాంట్రాక్టు పద్ధతిపై గత 16 సం.ములుగా ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గా పనిచేయుచున్నాననియు వారికి 40 సం.ముల వయస్సు ఉన్నందువలన ఇతర ఉద్యోగ అవకాశములు లేనందున దయవుంచి అతనిని గతంలో మాదిరిగా కాంట్రాక్టు పద్ధతిపై కొనసాగించవలసినదిగా ప్రార్థించియున్నారు.

అర్జీదారుడు సమర్పించిన విషయములన్నియు యదార్థములనియు మరియు అతని సర్వీసు 16 సం.ముల నుండి ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయడం జరుగుచున్నది.

శ్రీ కె.అనిల్‌కుమార్ గారు ప్రస్తుతము పట్టణ సమాజాభివృద్ధి విభాగం ద్వారా నిర్వహించు వేడుకలు, ఉత్సవములు, స్వయం సహాయక సంఘాల మీటింగులు, ట్రైనింగులు, గ్రామ సభలు నిర్వహణలందు లైటింగ్ మరియు సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయుట మరియు వాటి నిర్వహణ, కుట్టు మిషన్‌లు రిపేరు చేయుట, జనశ్రీ భీమాయోజన మరియు అభయహస్తం క్లైయిమ్స్ పరిష్కరించుటలో భీమామిత్రలా పనిచేయుట ఇవికాక అవుట్ డోర్ టపా మొదలగు పనులు నిర్వహించుచున్నాడు. కావున వారి సేవలు యు.సి.డి. క్షేత్ర మరియు ఆఫీసు విభాగాలలో అవసరమై యున్నవి.

యు.సి.డి. విభాగము నందు వారి 16 సంవత్సరముల అనుభవం వలన వారి తదుపరి సేవల ఉపయోగమునూ మరియు యు.సి.డి. విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిపై సర్వీసు చేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లు, 3 జూ.స్పెషలిస్టులు మరియు ఒక స్పెషలిస్టుల సర్వీసులను దృష్టిలో వుంచుకొని అదే పద్ధతిపై శ్రీ కె. అనిల్‌కుమార్, ఎలక్ట్రీషియన్-కమ్-అటెండర్ గారి సర్వీసును ది.16-6-2012న నిలుపుదలచేసి మరియొక 11 నెలల కాలముపాటు అనగా ది.17-6-2012 నుండి 16-5-2013 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో ప్రస్తుతము చెల్లించుచున్న వేతనము రోజుకు రూ.312-50 పై.ల చొప్పున పొడిగించు విషయములో పునఃపరిశీలించి నిర్ణయము తీసుకొను నిమిత్తము వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.యు2-272/99).

6/1254- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరా క్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపర్చుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలెప్‌మెంట్ (యు.సి.డి.) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9000/- చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10000/-లు చెల్లించు పద్ధతిపై 3 జూ.స్పెషలిస్టులను మరియు రూ.18000/-లు చెల్లించు పద్ధతిపై స్పెషలిస్టు, లైవిలీహుడ్‌లను కృష్ణాజిల్లా సమాఖ్య వారు విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.942, dt.12-6-2012 ప్రకారము పై తెల్పిన వారి కాంట్రాక్టు కాలము ది.18-5-2012 నుండి ది.17-8-2012 (3 నెలలు) వరకు పొడిగించుచూ తదుపరి కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపునకు కమ్యూనిటీ ఆర్గనైజర్ల పెర్ఫామెన్స్ రిపోర్టుతో స్థాయీ సంఘము వారి ముందుంచవలసినదిగా తీర్మానించియున్నారు. సదరు తీర్మానము ప్రకారము 3 సి.డి.ఓ.లు వారి వారి పరిధిలో పనిచేయుచున్న కమ్యూనిటీ ఆర్గనైజర్ల యొక్క పెర్ఫామెన్స్ ధృవీకరించుచూ యిచ్చిన రిపోర్టును యిందుతో జతజేయుచూ మరియు వారి సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమై యున్నందున వారి కాంట్రాక్టు కాలమును ఈ క్రింద చూపిన విధముగా మరియొక 11 నెలలపాటు పొడిగించుటకు ప్రతిపాదించటమైనది.

| వరుస నెం. | కమ్యూనిటీ ఆర్గనైజర్ పేరు | కాంట్రాక్టు ముగియు తేది. | ప్రతిపాదిత పొడిగించు కాలము | గౌరవ వేతనము Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | బి.సుబ్రహ్మణ్యం | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 2 | ఎ.వి.యన్.సుగుణ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 3 | జి.యస్.సుజాత | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 4 | ఆర్.డి.వి.కిశోర్ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 5 | కె.విద్యాసాగర్ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 6 | సి.హెచ్.నాగమణి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 7 | యన్.యన్.వి.కనకదుర్గ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 8 | యం.కొండబాబు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 9 | బి.స్వాతి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 10 | కె.రాధాకుమారి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 11 | కె.శ్రీనివాసరావు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 12 | కె.స్వరూపరాణి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 13 | జె.సునీత | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 14 | పి.నాగలక్ష్మి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 15 | కె.విజయభవానీ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 16 | వి.కిరణ్మయి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 17 | డి.జ్యోతి | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 18 | కంబాల బాబు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 19 | జి.ప్రసాద్ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 20 | బి.నాగరమ్య | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 21 | ఆర్.లోకేశ్వరరావు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 9000/- |
| 22 | డి.పావని, జూ.స్పెషలిస్టు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 10000/- |
| 23 | యస్.శ్వేత, జూ.స్పెషలిస్టు | 17-8-2012 | 18-8-2012 to 31-10-2012 (left the job from 1-11-12) | 10000/- |
| 24 | జి.శివరామకృష్ణ, జూ.స్పెషలిస్టు | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 10000/- |
| 25 | యల్.రవికుమార్, స్పెషలిస్టు, లైవిలీహుడ్ | 17-8-2012 | 18-8-2012 to 17-7-2013 | 18000/- |

పై తెల్పిన 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, 3 గురు జూ స్పెషలిస్టులను మరియు స్పెషలిస్టు లైవిలీ హుడ్ సేవలను పై సూచింపబడిన కాలములలో ఉపయోగించుకొనుటకుగాను మరియు వారికి 11 నెలల కాలమునకు గౌరవ వేతనము మొత్తము రూ.25,21,516/- లు ఈ క్రింద తెలియజేసిన విధముగా నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి జిల్లా సమాఖ్య వారికి చెల్లించుటకు ఆమోదము నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

| | | |
|---|---|---|
| 21 x Rs.9000/- x 11 | = | Rs.20,79,000/- |
| 2 x Rs.10000/- x 11 | = | Rs. 2,20,000/- |
| 1 x Rs.10000/- x 2 months 14 days | = | Rs. 24,516/- |
| 1 x Rs.18000/- x 11 | = | Rs. 1,98,000/- |
| | | ------------------- |
| | = | Rs. 25,21,516/- |
| | | ------------------- |

(ఆర్.సి.యు2-34459/07)

7/1255- కృష్ణా జిల్లా, ఫైర్ ఆఫీసరు, విజయవాడ ది.19.12.2012వ తేది లేఖ నెం.4619/A3/2006 గల లేఖ యందు విజయవాడ నగరము యందు ఫ్లై ఓవరు వంతెన నిర్మాణము జరిగినప్పుడు తమ కార్యాలయము మరియు స్టాఫ్ క్వార్టర్స్‌ను కోల్పోవుట జరిగినదనియు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ది.28.6.2011వ తేది జి.ఓ.యం.యస్. నెం.691 ఉత్తర్వుల యందు 726 చ.గ.ల స్థలమును కేటాయించినారని మరియు RTC వారు ఆర్థిక సహకారమును అందించుటకు అంగీకారించినారనియు, పై స్థలము యందు భవన నిర్మాణమునకు ప్రతిపాదనలు మంజూరు చేయు నిమిత్తం నగరపాలక సంస్థకు అర్జీచేయగా స్క్రూటీని ఫీజు రూ.10,000/- చెల్లించవలసినదిగా కోరినారని, తమది ప్రభుత్వ రంగ సంస్థ మరియు అత్యవసర సర్వీసు అయినందున భవన నిర్మాణము మంజూరునకు చెల్లించవలసిన స్క్రూటీని ఫీజు మరియు ఇతర ఫీజుల చెల్లింపు నుండి మినహాయింపు యివ్వవలసిందిగా కోరినారు.

అందుపై సమర్పించునదేమనగా భవన నిర్మాణములకు సంబంధించిన నియమ నిబంధనలలోని షరతు నెం.10 యందు విద్యా సంస్థలు, దేవాలయములు, చర్చీలు, మసీదులు వంటి నిర్మాణాలకు ఇతర భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినపుడు చెల్లించు చార్జీలలో 50% చెల్లింపుపై అనుమతి మంజూరు చేయవచ్చుననియు.

ప్రస్తుతము ఫైర్ డిపార్టుమెంటు వారిచే చేపట్టబడుచున్న నిర్మాణము ప్రభుత్వ రంగ సంస్థకు చెందిన మరియు అత్యవసర సర్వీసుల కొరకు అయినందున సదరు భవన

నిర్మాణానికిగాను నగరపాలక సంస్థకు భవన నిర్మాణ అనుమతి మంజూరుచేయు విషయమందు చెల్లించవలసిన అన్ని చార్జీల నుండి మినహాయింపు యిచ్చుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (G2-103576/2013)

8/1256- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 46వ డివిజను ముత్యాలంపాడులోని ఖర్మల భవనము నిర్వహణను ముత్యాలంపాడు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి సంవత్సరమునకు రూ.86,535/-లు అద్దె చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరముల కాలమునకు మంజూరు చేసిన లీజు కాలము ది.16.10.2012తో ముగిసినందున సదరు ఖర్మల భవనము నిర్వాహణను మరియుక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.17.10.2012 నుండి ది.16.10.2015 వరకు అద్దె చెల్లించు పద్ధతిపై 33 1/3% పెంపుదల చేయుచూ సంవత్సరమునకు రూ.1,15,500/-లు అద్దె చెల్లించు పద్ధతిపై నిర్వహణ భాద్యతలను ముత్యాలంపాడు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి మంజూరు చేయు విషయముపై తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన అఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.N2-151302/2012)

9/1257- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల ఉడ్పేట కమ్యూనిటీ హాలును 3 సంవత్సరముల కాలము లీజుకిచ్చుటకు టెండర్-కం-బహిరంగ వేలము ది.16-11-2012న ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ వారి ఛాంబర్ నందు నిర్వహించగా ఈ క్రింది ఇద్దరు పాటదారులు సీల్డు టెండర్స్ నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తములను ఆఫర్ చేసినారు. సదరు టెండరుదారులు మరియు వారు ఆఫర్ చేసిన మొత్తములను ఈ క్రింది పట్టికలో సూచించడమైనది.

| వ. నెం. | పాటదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ సంవత్సరమునకు రూ. | సీల్డు టెండరులో ఆఫర్ చేసిన మొతం రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తం రూ. | చెల్లించిన ఇ.యం.డి రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి టి.నిర్మల | 77,333/- | 78,500/- | 80,333/- | 19,333/- |
| 2 | శ్రీ కె.కమలాకర్ | 77,333/- | 78,200/- | 79,333/- | 19,333/- |

సదరు పై ఇద్దరు పాటదారులలో శ్రీమతి టి.నిర్మల గారు బహిరంగ వేలములో హెచ్చు మొత్తము ఆఫరు చేసినందున ఆమె ఆఫరు చేసిన లీజు మొత్తము సంవత్సరమునకు రూ.80,333/-లకు ఆమోదించి ఇ.యం.డి రూ.19,333/-లు పోను మిగిలిన లీజు మొత్తము రూ.61,000/-లు 7 దినములలో చెల్లించవలసినదిగా ది.09-01-2013న నోటీసు జారీ చేయడమైనది. సదరు నోటీసు ప్రకారము పాటదారుని అయిన శ్రీమతి టి.నిర్మల గారు బ్యాలెన్సు లీజు మొత్తము రూ.61,000/- చెల్లించినందున స్టాండింగ్ కమీటీ వారి ఆమోదమునకు లోబడి ది.29-01-2013న ఉత్తర్వులు జారీ చేసి ది.01-02-2013 తేది నుండి 31-01-2016 వరకు 3 సంవత్సరముల లీజు కాలమునకు సదరు కమ్యూనిటీ హాలును లీజుకు కేటాయించమైనది.

కావున ఆఫీసు వారు పైన తీసుకొన్న చర్యను ఆమోదించవలసినదిగా స్టాండింగ్ కమీటీ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-1813/2003)

10/1258- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల క్రిష్ణలంకలో గల రాణిగారితోటలోని చలసాని నగర్ కమ్యూనిటీ హాలు మొట్ట మొదటిసారి శ్రీ యం. శ్రీనివాసరావు గారికి 3 సంవత్సరములకు రూ.65,000/- చెల్లించు పద్దతి పై స్థాయి సంఘము వారి తీర్మానము నెం.91,

తేది.05.06.2003 ప్రకారము ది.17.06.2003 నుండి ది.16.06.2006 వరకు లీజుకివ్వబడినది. తదుపరి స్థాయి సంఘము వారి తీర్మానము నెం.267, తేది.07.12.2006 ననుసరించి పాత అద్దె రూ.65,000/లు పై 33.33% పెంచి అనగా సంవత్సరమునకు రూ.86,665/-లు చెల్లించు పద్ధతిపై ది.28.12.2006 నుండి 27.12.2009 వరకు పొడిగించడమైనది. మరల తదుపరి స్థాయి సంఘము వారి తీర్మానము నెం.351, తేది.12.11.2009 ననుసరించి పాత అద్దె రూ.86,665/-లుపై 33.33% పెంచి అనగా సంవత్సరమునకు రూ.1,15,550/-లు చెల్లించు పద్ధతిపై ది.28.12.2009 నుండి 27.12.2012 వరకు పొడిగించడమైనది.

ప్రస్తుతము సదరు కమ్యూనిటీ హాలు లీజు ది.27.12.2012తో ముగియుచున్నందున ప్రస్తుత లీజుదారుడైన శ్రీ యం.శ్రీనివాసరావు గారికి 33.33% పెంచి లీజు పొడిగింపునకు తన అంగీకారము తెలిపియున్నందున సదరు రాణిగారి తోటలోని చలసాని నగర్ కమ్యూనిటీ హాలును ది.28.12.2012 నుండి 27.12.2015 వరకు మరియొక 3 సంవత్సరముల కాలమునకు ప్రస్తుత లీజుపై రూ.1,15,550/-లుపై 33.33% పెంపుతో సంవత్సరమునకు రూ.1,54,063/-లు చెల్లించు ప్రతిపాదికన స్టాడింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి లీజుకివ్వడమైనది. సదరు లీజుదారుడు ప్రస్తుత లీజు కాలమునకు అనగా 28.12.2012 నుండి 27.12.2013 వరకు సంవత్సరమునకు సంబంధించిన లీజు మొత్తము రూ.1,54,063/-లు మరియు సర్వీసు టాక్సు రూ.19,042/-లు ది.26.02.2013న చెల్లించినాడు.

కావున ఆఫీసు వారు పైన తీసుకొన్న చర్యను అమోదించవలసినదిగా స్టాండింగ్ కమిటీ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.నెం.N3-1231/2006)

11/1259- విజయవాడ నగరములో ఆస్థి వివరముల సర్వే మరియు ఇంటి నెంబర్లు వేయు పద్ధతినకు సంబంధించిన ప్రాజెక్టు వర్కునకు ఆఫీసు వసతి కలుగజేయవలసినదిగా M/s.CADD-INFO Software Solutions వారు వారి లేఖ తేది.20-12-2011 నందు కోరియున్నారు.

వారి అభ్యర్ధననుసరించి పటమటలోని సర్కిల్-3 ఆఫీసులో గల 2వ అంతస్థులోని మీటింగ్ హాలులో ఒక ప్రక్కగా విభజన గోడను నిర్మించి గదిని ఏర్పాటుచేసి గవర్నమెంటు విధానము ప్రకారము వారికి నెలకు రూ.4,548/-లుగా అద్దెను నిర్ణయించి ది.1-2-2012 నుండి 31-12-2012 వరకు వారికి కేటాయించడం జరిగినది. సదరు సంస్థ వారు 11 నెలలకు సంబంధించిన అద్దెను చెల్లించినారు.

మరలా సదరు సంస్థ వారు సదరు లీజును ప్రస్తుత అద్దెపై 11.11% చొప్పున పెంపుదల చేస్తూ మరియొక సంవత్సర కాలము అనగా ది.1-1-2013 నుండి 31-12-2013 వరకు పొడిగించవలసినదిగా వారి లేఖ తేది: 5-12-2012లో కోరియున్నారు.

కార్పోరేషన్ చట్టంలోని సెక్షన్ 148 (1) ప్రకారము 12 నెలలకు మించకుండా లీజును కమీషనరు గారు మంజూరు చేయు అవకాశమున్నందున, సదరు ప్రస్తుత అద్దెపై 11.11% పెంపుదల చేయుచూ అనగా ప్రస్తుత అద్దెపై రూ.4,548/- + రూ.505/- (11.11%) = రూ.5,053/-లు నెలకు చెల్లించు పద్ధతిపై ది.1-1-2013 నుండి 31-12-2013 వరకు కేటాయించడము జరిగినది. ఆ విధముగా కమీషనర్ గారిచే మంజూరు చేయబడిన పై చర్యను స్టాండింగ్ కమిటి వారికి తెలియజేయుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-168815/11)

12/1260- విజయవాడ నగరపాలక సంస్థ అక్కౌంట్స్ విభాగము నందు 2009-2010 నుండి 2011-2012 వరకు మూడు ఆర్థిక సంవత్సరములకు బ్యాలెన్స్ షీట్స్ పూర్తి చేయవలసియున్నది. వాటిని పూర్తి చేయుటకు అనుభవము కలిగిన ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించవలసిన అవసరము ఏర్పడినది.

అక్కౌంట్స్ విభాగము నందు పనిచేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లలలో ఒకరు రాజీనామా చేయుట వలన, మరిఒకరిని "సి" సెక్షన్‌కు అప్పగించుట వలన ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కావలసిన అవసరము ఏర్పడినది.

శ్రీ వి.శ్యామ్ ప్రసాద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ 2007 నుండి 2011 సం.ము వరకు అక్కౌంట్స్ విభాగము నందు పనిచేస్తూ క్లరికల్ పరీక్షల కోచింగ్ నిమిత్తం సెప్టెంబర్, 2011 నుండి సెలవులో వెళ్లియున్నారు. జంట పద్ద విధానములో మంచి అనుభవము కలిగిన ఇతనిని గత కమీషనరు గారి మౌఖిక ఆదేశములతో ది.27.7.2012 నుండి అక్కౌంట్స్ విభాగము నందు డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులలో తీసుకొనుట జరిగినది.

అదే విధముగా శ్రీ పి. వంశీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ 2009 నుండి 2011 వరకు అక్కౌంట్స్ విభాగము నందు పనిచేస్తూ క్లరికల్ పరీక్షల కోచింగ్ నిమిత్తం డిసెంబర్, 2011 నుండి సెలవులో వెళ్లియున్నారు. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు తయారీలో మంచి అనుభవము కలిగిన ఇతనిని గత కమీషనరు గారి నోట్ ఫైల్‌పై గల ఆదేశములతో ది.14.12.2012 నుండి అక్కౌంట్స్ విభాగము నందు డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులలో తీసుకొనుట జరిగినది.

అందువలన జంట పద్ద విధానము నందు మంచి అనుభవము కలిగి, బ్యాలెన్సు షీట్స్ తయారీలో సహాయకులుగా పనిచేయుటకు శ్రీ వి.శ్యామ్ ప్రసాద్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ది.27.7.2012 నుండి అదే విధముగా శ్రీ పి. వంశీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ది.14-12-2012 నుండి కాంట్రాక్టు పద్దతిలో అక్కౌంట్స్ విభాగము నందు డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా కొనసాగించు ఆవశ్యకత ఉన్నది. మరియు వీరికి ఈ క్రింది విధముగా రోజువారి భత్యములు వ్యయము అవుతుంది.

| వ. నెం. | పేరు | పిరియడ్ | నెలకు చెల్లించవలసిన మొత్తము రూ. | మొత్తము రూ. |
|---|---|---|---|---|
| 1 | వి.శ్యామ్ ప్రసాద్ | 1) 27.7.2012 నుండి 23.10.2012 (89 రోజులు) | 5,500/- | 15,967/- |
| | | 2) 25.10.2012 నుండి 21.01.2013 (89 రోజులు) (కౌన్సిల్ వారి తీర్మానము నెం.2/136, తేది.25.10.2012 ప్రకారము పెరిగిన వేతనములు) | 9,500/- | 27,580/- |
| | | 3) 23.01.2013 నుండి 21.04.2013 (89 రోజులు) | 9,500/- | 28,408/- |
| 2 | పి. వంశీ | 1) 14.12.2012 నుండి 12.03.2013 (89 రోజులు) | 9,500/- | 28,193/- |
| | | 2) 14.03.2012 నుండి 21.04.2013 (39 రోజులు) | 9,500/- | 12,166/- |
| **మొత్తము రూ.** | | | | **1,12,314/-** |

ది.27.7.2012 నుండి 21.04.2013 వరకు అగు వ్యయము రూ.1,12,314/-లను జనరల్ ఫండ్ ఖాతా నుండి భరించుటకును, మరియు పై తెలిపిన తేదిల నుండి వారు విధులు నిర్వహిస్తునందున ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగాను మరియు సదరు డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలు అక్కౌంట్స్ విభాగములో అవసరము యున్నందున వారిని కాంట్రాక్ట్ పద్దతిపై ది.21.04.2013 వరకు కొనసాగించవలసినదిగా కోరుతూ ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.(Rc.B1-153633/12)

13/1261- లేటు యం.డి.షాకీర్ జహాన్, గార్డినరు గారి కూతురు అయిన శ్రీమతి షేక్ మహిజాబీన్ గారు, తన అర్జీ నందు వారి తల్లి అయిన యం.డి. షాకీర్ జహాన్ గారు ది.08-08-2012న "HCV related cirrhosis of liver portal HTN, grade-I-II esophageal varices, splenomegaly, decompensted ascites, genotype-2" సర్జరీ నిమిత్తము ఆంధ్రా హాస్పటల్స్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగాచేరి ట్రీట్‌మెంటు చేయించుకుంటూ ది.08-08-2012న మరణించినారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.65,164/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము డైరక్టర్, మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis No. 61155(1)MA-D/2012, Dt.30-12-2012 నందు లేటు యం.డి. షాకీర్ జహాన్, గార్డినరు గారి కూతురు అయిన శ్రీమతి షేక్ మహిజాబీన్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.64,464/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005; జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006; జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు జి.వో.యం.యస్. నెం.397, హెచ్.యం.& ఎఫ్.డబ్ల్యు. (కె-1) డిపార్టుమెంటు, ది.14.11.2008ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టరు, మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్యుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.64,464/-లను (అరవై నాలుగు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి షేక్ మహిజాబీన్, తల్లి: లేటు యం.డి.షాకీర్ జహాన్, గార్డినరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C22-149636/2012).

14/1262- శ్రీ కె.రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ ది:03-02-2011 గల అర్జీ నందు వారి భార్య శ్రీమతి కె.రమాదేవి "Anteverted, Bulky Uterus with Prominent Endometrium" ట్రీట్‌మెంటు నిమిత్తము యన్.ఓ.ఆర్.ఐ మదర్ & ఛైల్డ్ ఆసుపత్రి, గాంధీనగర్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ది:13-11-2010 నుండి ది:22-11-2010 వరకు ట్రీట్‌మెంటు చేయించుకున్నారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.29,245/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్యూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి పంపగా వారి యొక్క లేఖ L.Dis.No.44734(1)/MA-C/2011, dt.21-01-2013, నందు శ్రీ కె.రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.26,320/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007

మరియు జి.వో.యం.యస్. నెం.397, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.14-11-2008 ననుసరించి సిపార్సు చేసినారు.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.26,320/-లను (ఇరవై ఆరు వేల మూడు వందల ఇరవై రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.రాంబాబు, జూనియర్ అసిస్టెంట్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-105344/2011).

15/1263- శ్రీ బి. శ్రీనివాస భాస్కర్, జూనియర్ అసిస్టెంటు ది.08.11.2012 గల అర్జీనందు తాను "Cataract operation in right eye" ట్రీట్‌మెంటు నిమిత్తము అరవింద రెటీనా ఇన్‌స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ ఐ హస్పిటల్ విజయవాడ నందు ఇన్‌పేషంట్‌గా 28.10.2012 నుండి 29.10.2012 వరకు ఉండి ట్రీట్‌మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు రూ.34,931/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.5640/MR/G6/11, ది.19.02.2013 నందు శ్రీ బి. శ్రీనివాస భాస్కర్, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన రీయింబర్సుమెంటు మొత్తము రూ.10,000/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.ఒ.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.03.2005ల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ బి.శ్రీనివాస భాస్కర్, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-154615/2012)

16/1264- శ్రీ జి.వి.మురళీధర రావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారు తన అర్జీ నందు వారి భార్య అయిన శ్రీమతి జి.రాధాదేవి ది.12.01.2013న "Right Hemifacial Spasm-Disease with a diagnosis" ట్రీట్‌మెంటు నిమిత్తము నిమ్స్, హైదరాబాదు నందు ఇన్‌పేషెంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు రూ.8,260/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.220/G6/MR/2013, ది.12.02.2013 నందు జి.ఓ.యం.యస్. నెం.68, హెచ్.యం. అండ్ యఫ్.డబ్ల్యు. (కె1) డిపార్టుమెంటు, ది.28-03-2011 అండర్ పాయింట్ (f) ప్రకారము నిమ్స్/స్విమ్స్ హాస్పటల్ నందు ట్రీట్‌మెంటు చేయించుకొన్న వారికి స్క్రూటినీ చేయవలసిన అవసరము లేదని తెలియజేసినారు.

కావున, సదరు శ్రీ జి.వి.మురళీధర రావు, రిటైర్డు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.8,260/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.68, హెచ్.యం.అండ్

యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.28-3-2011ల ననుసరించి చెల్లించవలసినదిగా అనుమతి కోరుతూ వచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-103404/2013)

17/1265- శ్రీమతి ఎ.శేషారత్నం, తన అర్జీ నందు వారి భర్త అయిన శ్రీ ఎ.కృష్ణారావు, రిటైర్డ్ క్లీనర్ (PPO No.1475) గారు ది.03-08-2012 నుండి 14-08-2012 వరకు "Carainoma Stomach with Metasbasis to bony pelvis (Right femoral head) obstructive Uropathy" ట్రీట్‌మెంటు నిమిత్తము విజయ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి ట్రీట్‌మెంటు చేయించుకుంటూ ది.15-09-2012న మరణించినారని తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,01,800/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టరు, ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ L.Dis No. 505(1)MA-C/2013, Dt.02-03-13 నందు శ్రీమతి ఎ.శేషారత్నం, W/o లేటు ఎ.కృష్ణారావు రిటైర్డ్ క్లీనర్ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.89,700/-ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం. 180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం.&F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టరు, ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రుటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.89,700/-లను (ఎనభై తొమ్మిది వేల ఏడు వందల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీమతి ఎ.శేషారత్నం, W/o లేటు ఎ.కృష్ణారావు, రిటైర్డ్ క్లీనర్ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-156199/2012).

18/1266- ది.31.08.2012న రిటైరు అయిన శ్రీ తమ్మిశెట్టి గురవయ్య, డ్రైవరు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4161/P2/1247/2012-13, తేది.31.01.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.9790/- లు చొప్పున ది. 01.09.2012 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,77,939/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.9790/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.14.08.2025 వరకు ఆ తదుపరి ది.15.08.2025 నుండి నెలకు రూ.5874/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ తమ్మిశెట్టి గురవయ్య, రిటైర్డు డ్రైవరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(R.C11-100063/2013)

19/1267- ది.31.12.2012న రిటైరు అయిన శ్రీ జి. రంగరాజు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.4166/P2/1295/12-13, తేది.05.02.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.12800/- లు చొప్పున ది. 01.01.2013 నుండి
2. పదవీ విరమణ పారితోషికము రూ.6,24,888/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.12800/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.31.12.2020 వరకు ఆ తదుపరి ది.01.01.2021 నుండి నెలకు రూ.7680/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ జి. రంగరాజు, రిటైర్డు వర్కు ఇన్స్పెక్టరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(R.C11-157690/2012)

20/1268- ది.31-07-2012న రిటైరు అయిన శ్రీ యల్.యస్.వి.సత్యనారాయణ, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004174/P2/1351/2012-13, తేది:21-02-2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.10,580/-లు చొప్పున ది.01-08-2012 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.5,16,480/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.10,580/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.31-07-2019 వరకు ఆ తదుపరి ది.1-08-2019 నుండి నెలకు రూ.6,546/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ యల్.యస్.వి.సత్యనారాయణ, రిటైర్డు సీనియర్ అసిస్టెంటునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-103607 / 2013)

21/1269- ది.28.02.2013న రిటైరు అయిన శ్రీ పి. సీతారామస్వామి, రిటైర్డు చైన్‌మెన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004167/P2/1309/2012-13, తేది:14.02.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున ది.01-03-2013 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.4,05,191/-లు ఒకే మొత్తముగాను,
3. కుటుంబ పింఛను నెలకు రూ.8,300/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.09-02-2018 వరకు ఆ తదుపరి ది.10.02.2018 నుండి నెలకు రూ.4,980/-లు చొప్పున చెల్లించవలయును.

కావున, సదరు పింఛను లాభములను శ్రీ పి. సీతారామస్వామి, రిటైర్డు చైన్‌మెన్‌నకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-100958 / 2013)

22/1270- ది.28.02.2013న రిటైరు అయిన శ్రీ జి.నరసింహరావు, రిటైర్డు వైర్‌మెన్ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.04168/P2/1345/2012-2013, తేది:18.02.2013 నందు ఈ దిగువ తెల్పిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు :

1. పదవీ విరమణ పింఛను నెలకు రూ.11,825/-లు చొప్పున ది.01.03.2013 నుండి,
2. పదవీ విరమణ పారితోషికము రూ.5,77,286/-లు ఒకే మొత్తముగాను,

3. కుటుంబ పింఛను నెలకు రూ.11,825/-లు చొప్పున పింఛనుదారుడు మరణించిన తదుపరి తేది నుండి 7/5 సం.ముల వరకు లేదా ది.09.02.2020 వరకు ఆ తదుపరి ది.10.02.2020 నుండి నెలకు రూ.7,095/-లు చొప్పున చెల్లించవలయును.

